## క్లుప్తంగా

### శభాష్ వలంటీర్



కేజీహెచ్‌లో చికిత్స పొందుతున్న ఆదిలక్ష్మికి పింఛన్ అందజేస్తున్న వలంటీర్ జగదీశ్వరి

మునగపాక: వలంటీర్లు తమ కర్తవ్యాలను సక్రమంగా నిర్వహిస్తూ అందరి మన్ననలు అందుకుంటున్నారు. వాడ్రాపల్లి సచివాలయ పరిధిలోని శీశెట్టి అదిలక్ష్మి అనారోగ్యంతో బాధపడుతూ విశాఖ కేజీహెచ్‌లో చికిత్స పొందుతున్నారు. దీంతో జూలై నెల పింఛన్‌ను వలంటీర్ బి.జగదీశ్వరి కేజీహెచ్‌కు వెళ్లి సోమవారం అందజేశారు. వలంటీర్ జగదీశ్వరి సేవలను సర్పంచ్ నూకరాజు, ఎంఎల్‌వో సంజయ్, ఎంపీడీవో మన్మథరావు, ఎంపీపీ జయలక్ష్మి, జెడ్పీటీసీ స్వామి సత్యనారాయణ అభినందించారు.

### నేడు అల్లూరి విగ్రహావిష్కరణ

నక్కపల్లి : విప్లవ వీరుడు అల్లూరి సీతారామరాజు 125వ జయంతిని పురస్కరించుకుని నక్కపల్లి మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన అల్లూరి సీతారామరాజు విగ్రహాన్ని మంగళవారం పాయకరావుపేట ఎమ్మెల్యే గొల్ల బాబూరావు ఆవిష్కరించనున్నారు. వేంపాడు క్షత్రియ సేవాసంఘం వారు ఈ విగ్రహాన్ని ఏర్పాటు చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో అన్ని వర్గాల వారు పాల్గొని విజయవంతం చేయాలని ఎంపీడీవో సీతారామరాజు కోరారు.

### కోటవురట్లలో 'గడప గడపకు' నేడు

కోటవురట్ల : కోటవురట్ల సచివాలయం-2 పరిధిలో రెండో రోజు గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం సోమవారం నిర్వహించనున్నట్లు వైఎస్సార్‌సీపీ రాష్ట్ర అదనపు కార్యదర్శి ఆర్.ఎస్.సీతారామరాజు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే గొల్ల బాబూరావు ఇంటింటికీ వెళ్లి సమస్యలు తెలుసుకుంటారని తెలిపారు. ఉదయం 5.30 గంటలకు కార్యక్రమం ప్రారంభమవుతుందని అధికారులు, ప్రజా ప్రతినిధులు, వలంటీర్లు హాజరు కావాలని సూచించారు.

### మరిణమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు



ఆలయంలో పూజలు నిర్వహిస్తున్న భక్తులు

పాయకరావుపేట : సత్యవరం గ్రామంలో శ్రీ తిరుమల తిరుపతి దేవస్థానం సహకారంతో సమరసత సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో గురుపౌర్ణమి సందర్భంగా సోమవారం శ్రీ నూకాంబిక మరిణిమ్మ ఆలయంలో సత్యదేవ సామూహిక వ్రతాలు, పూజలు చేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ సర్పంచ్, గ్రామ ధార్మిక జట్టు, సబ్ డివిజన్ కన్వీనర్ వెంకటరెడ్డి, ధర్మ ప్రచారక్ వీరబాబు పాల్గొన్నారు.

### రైతులకు వరి విత్తనాల పంపిణీ

నక్కపల్లి : మండలంలో చందనాడ సచివాలయం పరిధిలో చందనాడ, బుచ్చిరాజుపేట గ్రామాలకు చెందిన రైతులకు సర్పంచ్‌లు తళ్ల బార్గవ్, కాళ్ల శ్రీను మంగళవారం వరి విత్తనాలను పంపిణీ చేశారు. ఖరీఫ్ సీజన్‌కు ముందే రైతులకు ఆర్‌బీకేల ద్వారా ప్రభుత్వం సబ్సిడీతో కూడిన విత్తనాలను సిద్ధం చేసిందన్నారు. రైతులు వచ్చి తీసుకెళ్లాలని వారు కోరారు.

### శ్మశానవాటికల అభివృద్ధికి చర్యలు



అనకాపల్లి ఎంపీ డాక్టర్ సత్యవతిని కలిసిన మండల సర్పంచ్‌లు

మునగపాక : శ్మశాన వాటికల అభివృద్ధికి చర్యలు తీసుకుంటామని అనకాపల్లి ఎంపీ డాక్టర్ భీశెట్టి వెంకట సత్యవతి అన్నారు. మండలంలోని అరబుపాలెం,మూలపేట సర్పంచ్‌లు బొడ్డేడ శ్రీనివాసరావు, భీశెట్టి గంగప్పల నాయుడు అనకాపల్లి ఎంపీ డాక్టర్ సత్యవతిని కలిసి తమ గ్రామాల్లో శ్మశానవాటికల అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని కోరారు. ఇందుకు స్పందించిన ఆమె పంచాయతీ తీర్మానం చేసి తనకు అందజేస్తే తగు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో నాగులాపల్లి పాలసంఘ అధ్యక్షుడు దొడ్డి బుజ్జి పాల్గొన్నారు.

# పాలనలో నూతన సంస్కరణలు



ఉద్దండపురంలో లబ్ధిదారులకు ధ్రువపత్రాలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే బాబూరావు



కె.వెంకటాపురంలో సమస్యలు తెలుసుకుంటున్న ఎమ్మెల్యే బాబూరావు

నక్కపల్లి : ప్రజలకు సురక్షితమైన పాలన అందించడమే జగనన్న ప్రభుత్వ లక్ష్యమని పాయకరావుపేట ఎమ్మెల్యే గొల్ల బాబూరావు అన్నారు. సోమవారం ఉద్దండపురం, డీఎల్‌పురం గ్రామాల్లో జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జగనన్న ప్రభుత్వం పాలనలో నూతన సంస్కరణలను అమలు చేస్తోందన్నారు. ప్రజలు తమ అవసరాల కోసం మండల కేంద్రాలు, ప్రభుత్వ కార్యాలయాల చుట్టు రోజుల తరగబడి తిరగాల్సిన శ్రమ లేకుండా నేరుగా వారికి కావాల్సిన ధ్రువపత్రాలను తక్షణమే అందించే కార్యక్రమం చేపట్టిందన్నారు. ఆంధ్రప్రదేశ్ పట్టణ ఆర్థిక మౌలిక సదుపాయాల సంస్థ డైరెక్టర్ వీసం రామకృష్ణ, ఎంపీపీ రత్నం, జెడ్పీటీసీ సభ్యురాలు కాసులమ్మ మాట్లాడుతూ ప్రభుత్వ పాలనలో పారదర్శకతను మరింతగా అమలు చేయడానికే ఈ కార్యక్రమాన్ని రూపకల్పన చేశారని తెలిపారు. డీఎల్‌పురంలో మొత్తం 507 దరఖాస్తులు రాగా వాటిలో ఇంటిగ్రేటెడ్ ధ్రువపత్రాల కోసం 258, ఆదాయ ధ్రువపత్రాల కోసం 242 వచ్చాయని అధికారులు తెలిపారు. ఉద్దండపురంలో 578 దరఖాస్తులు రాగా వాటిలో ఆదాయ ధ్రువపత్రాల కోసం 287, ఇంటిగ్రెటెడ్ కోసం 278 ఉన్నాయన్నారు. అర్హులందరికీ ధ్రువపత్రాలు అందజేయడం జరిగిందని తహసీల్దార్ అంబేద్కర్, ఎంపిడీవో సీతారామరాజు తెలిపారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ ఈశ్వరరావు, సర్పంచ్‌లు వెంకటేష్, కిల్లాడ కృష్ణ, ఎంపీటీసీలు బచ్చలరాజు, చంద్రరావు, కనకారావు, మండల పార్టీ అధ్యక్షుడు పాపారావు, డీసీఎంఎస్ మాజీ ఉపాధ్యక్షుడు మణిరాజు, మాజీ ఎంపిపి బొల్ల బాబ్జి, ఆస్పత్రి కమిటీ సభ్యుడు నర్సింహమూర్తి, డీటీ నీరజ, ఈవోపీఆర్డీ వెంకటనారాయణ పాల్గొన్నారు.

**సంక్షేమం ఆసరాగా నిలుస్తోంది..**

కోటవురట్ల: ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రజా సంక్షేమమే ధ్యేయంగా సువర్ణపాలన సాగిస్తున్నారని ఎమ్మెల్యే గొల్ల బాబూరావు అన్నారు. కోటవురట్ల సచివాలయం-2 పరిధిలో సోమవారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గొల్ల బాబూరావు రాట్నాలపాలెంలో ఇంటింటికీ వెళ్లి సమస్యలు తెలుసుకున్నారు. రాట్నాలపాలెం ఎగువ కాలనీలో మంచినీటి సమస్యతో ఇబ్బంది పడుతున్నామని పరిష్కరించాలని గ్రామస్తులు ఎమ్మెల్యేకు విన్నవించారు. రెండు నెలల్లో సమస్య పరిష్కారం అవుతుందని, వాటర్ ట్యాంకు నిర్మాణానికి చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. హైస్కూల్ ఎదురుగా ఉన్న వీధిలో డ్రైనేజీ సమస్య ఉందని, మురుగునీరు రోడ్డుపై నిలిచిపోతోందని ఫిర్యాదు చేశారు. పింఛను మంజూరు చేయాలని, సొంత ఇంటి స్థలం ఉందని ఇల్లు మంజూరు చేయాలని పలువురు సమస్యలు తెలిపారు. వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. అనంతరం మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఎన్నికల ముందు ఇచ్చిన అన్ని హామీలను నెరవేర్చారన్నారు. ప్రతి కుటుంబానికి రూ.లక్ష నుంచి రూ.5 లక్షలు వరకు లబ్ధి కలుగుతోందన్నారు. మరింత మెరుగ్గా సంక్షేమ పథకాలు అందాలంటే మళ్లీ జగన్‌మోహన్‌రెడ్డిని సీఎం చేయాలన్నారు. వైఎస్సార్‌సీపీ రాష్ట్ర అదనపు కార్యదర్శి సీతారామరాజు, సర్పంచులు అనిల్‌కుమార్, శివరామ్, వరహాల బాబు, ఎంపీటీసీలు వంగలపూడి రాంబాబు, పెట్ల రాంబాబు, ఉప సర్పంచ్ రాధాకృష్ణ, కో ఆప్షన్ మెంబర్ ఖుదా బాషా, పార్టీ నాయకులు సత్యనారాయణ, చిట్టిబాబు, నాని, రమణమూర్తి, కిషోర్, శెట్టి రమణ, అర్జున్, కృష్ణప్రసాద్, చిరంజీవి, విజయ్‌కుమార్, ప్రకాష్, కన్నబాబు, ఎంపీడీవో కాశీవిశ్వనాథరావు, ఈవోపీఆర్డీ సుబ్రహ్మణ్యం, డీటీ సోమశేఖర్, ఎస్ఐ నారాయణరావు పాల్గొన్నారు.

## జగనన్న సురక్షతో సమస్యలకు చెక్



కోటవురట్లలో ధ్రువపత్రాలు అందిస్తున్న ఎమ్మెల్యే బాబూరావు

కోటవురట్ల: జగనన్న సురక్షతో ధ్రువపత్రాల కోస పడే అవస్థలకు మోక్షం కలిగిందని ఎమ్మెల్యే గొల్ల బాబూరావు అన్నారు. మండలంలోని కోటవురట్ల సచివాలయం-2, రాజుపేట గ్రామాలలో జగనన్న సురక్ష కార్యక్రమం సోమవారం నిర్వహించారు. కోటవురట్లలో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే గొల్ల బాబూరావు పాల్గొని దరఖాస్తుదారులకు ధ్రువపత్రాలను అందజేశారు. కార్యక్రమం ద్వారా కోటవురట్లలో 178 దరఖాస్తులు రాగా 163 ధ్రువపత్రాలు, రాజుపేటలో 213 దరఖాస్తులకు 189 ధ్రువపత్రాలు అందజేశారు.

## బొడ్డేడకు శుభాకాంక్షల వెల్లువ



వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు ప్రసాద్‌ను సత్కరిస్తున్న వైఎస్సార్‌సీపీ శ్రేణులు

మునగపాక : వైఎస్సార్‌సీపీ అనకాపల్లి జిల్లా అధ్యక్షుడు బొడ్డేడ ప్రసాద్‌కు శుభాకాంక్షల వెల్లువ కొనసాగుతుంది. టి.సిరసపల్లి సర్పంచ్ మద్దాల ధనలక్ష్మి నాగప్పారావు, ఎంపీటీసీ వీరునాయుడు,పార్టీ సీనియర్ నేత నాయుడు అప్పలనాయుడు తదితరులు ప్రసాద్‌కు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. సాధన సంస్థ అధ్యక్ష్య,కార్యదర్శులు పైల గోపి,షేక్ ఇస్మాయిల్ తదితరులు ప్రసాద్‌కు అభినందనలు తెలిపారు.

## ప్రణాళికతో చదివితే రాణింపు



మాట్లాడుతున్న సైకాలజిస్టు నాగేశ్వరరావు

మునగపాక : విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలంటే సరైన ప్రణాళిక అవసరమని ప్రముఖ సైకాలజిస్టు గంపా నాగేశ్వరరావు అన్నారు. తిమ్మరాజుపేట డావిన్సీ అంతర్జాతీయ పాఠశాలలో విద్యార్థులు, తల్లిదండ్రులతో సమావేశం నిర్వహించారు. నైతిక విలువలతో కూడిన విద్య అవసరమని, అటువంటి విద్య ఇక్కడ దొరకడం సంతోషకరమని అన్నారు. 21వ శతాబ్దపు ఆధునిక విద్యా విధానంపై అవగాహన కల్పించారు. ఒత్తిడి లేని చదువు శ్రేయస్కరమని, పిల్లల అభీష్టాలకు అనుగుణంగా చదివించడం ద్వారా మంచి భవిష్యత్ సొంతమవుతుందని తల్లిదండ్రులకు సూచించారు. పాఠశాల మేనేజింగ్ డైరెక్టర్ కర్రి సుందరయ్య, డైరెక్టర్ జె.రమాణాజీ, ప్రిన్సిపాల్ మీనా మిశ్రా, డీన్ సూరిబాబు పాల్గొన్నారు.

## సురక్ష గురించి ఇంటింటికీ చెప్పండి



సమావేశంలో మాట్లాడుతున్న శ్రీనివాసరావు

ఎస్.రాయవరం : జగనన్న సురక్షతో ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు మరింత చేరువ అవుతున్నాయని వైఎస్సార్‌సీపీ నాయకుడు వెలగా శ్రీను అన్నారు. పెదగుమ్ములూరు గ్రామంలో సోమవారం సచివాలయ, సిబ్బంది ,గ్రామ వలంటీర్లతో సమావేశం నిర్వహించారు. జగనన్న సురక్షతో 11 రకాల సేవలు ఏక కాలంలో అందించే విధంగా ప్రణాళిక రూపొందించారని చెప్పారు. వీటిని ప్రతి ఇంటికి వెళ్లి వలంటీర్లు ఒకటికి రెండు సారు వివరించాలన్నారు. వైఎస్సార్‌సీపీ నాయకులు మణిరాజు, సీతారామరాజు పాల్గొన్నారు.

## అణుకు గ్రామానికి రోడ్డు వేయండి



అనకాపల్లి జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట గిరిజనులతో సీపీఎం నాయకులు

కోటవురట్ల : అణుకు గిరిజన గ్రామానికి రోడ్డు వేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు ఎం.అప్పలరాజు డిమాండ్ చేశారు. ఈ మేరకు అనకాపల్లిలో జిల్లా కలెక్టర్‌కు సోమవారం వినతిపత్రం అందజేసినట్లు తెలిపారు. అప్పలరాజు మాట్లాడుతూ అణుకు గిరిజన గ్రామానికి వెళ్లాలంటే గొట్టివాడ శివారు మెయిన్‌రోడ్డు నుంచి 6 కిలోమీటర్లు కాలినడకన నరకయాతన పడాలన్నారు. ఎన్నో ఏళ్లుగా సమస్యపై పోరాడుతున్నా ఎవరికీ పట్టలేదన్నారు. రోడ్డు లేకపోవడంతో చిన్నారులు విద్యకు దూరమవుతున్నారని, అధికారులు స్పందించి రోడ్డు మంజూరు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గిరిజనులు మర్రి సూరిబాబు, గెమ్మెలి సన్యాసిరావు, తంబెలి కొండబాబు, గెమ్మెలి అర్జున్, తాంబెలి రమేష్ పాల్గొన్నారు.

# భక్తి శ్రద్ధలతో గురుపౌర్ణమి



మల్లవరంలో సాయిబాబా మందిరంలో ఎమ్మెల్యే కన్నబాబు, జిల్లా వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు బొడ్డేడ ప్రసాద్



కోటవురట్లలో సాయిబాబాను దర్శించుకున్న ఎమ్మెల్యే బాబూరావు



మునగపాకలో షిరిడీ సాయిబాబాను దర్శించుకుంటున్న భక్తులు



నెల్లిపూడిలో సాయిబాబాను దర్శించుకున్న నేతలు



రేవుపోలవరంలో బాబాకు అభిషేకం



దిమిలిలో పూజలందుకుంటున్న సాయిబాబా

కోటవురట్ల: మండలంలో గురు పౌర్ణమి వేడుకలను వైభవంగా నిర్వహించారు. సాయిబాబా మందిరాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎదుట ఉన్న సాయిబాబా మందిరంలో బాబాను ఎమ్మెల్యే గొల్ల బాబూరావు దర్శించుకుని పూజలు చేశారు. ఎస్‌కెఎంఎల్ యజమాని వీరునాయుడు ఆధ్వర్యంలో అన్నసమారాధన చేశారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు సిద్దాబత్తుల సత్యనారాయణ, శింగంపల్లి కిషోర్, సర్పంచ్ అనిల్‌కుమార్, కో-ఆప్షన్ సభ్యుడు ఖుదా భాషా పాల్గొన్నారు.

రాంబిల్లి : గురుపౌర్ణమి సందర్భంగా సోమవారం పలు గ్రామాల్లో సాయిబాబా సన్నిధిలో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. దిమిలి, ధారపాలెం తదితర గ్రామాల్లో సాయిబాబా సన్నిధిలో పూజలు, హారతి, హోమాలు నిర్వహించారు. భక్తిశ్రద్ధలతో భజనలు చేశారు. అన్న సమారాధనలు జరిపారు.

నక్కపల్లి: గురుపౌర్ణమిని సోమవారం పలు ప్రాంతాల్లో అత్యంత భక్తి శ్రద్ధలతో జరుపుకొన్నారు. మండలంలో నెల్లిపూడి, వేంపాడులలో ఉన్న సాయిబాబా మందిరాల్లో ఉదయం నుంచి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయిబాబా భజనలు, సాయి సంకీర్తనలు ఆలపించారు. అన్న సమారాధన జరిపారు. ఏపీఎఫ్‌యుఐడీసీ డైరెక్టర్ వీసం రామకృష్ణ, ఎంపీపీ ఏనుగుపల్లి రత్నం, జెడ్పీటీసీ కాసులమ్మ, వైస్ ఎంపీపీ ఈశ్వరరావు, డీసీఎంఎస్ మాజీ ఉపాధ్యక్షుడు మణిరాజు, మండల పార్టీ అధ్యక్షుడు పాపారావు, సర్పంచ్ సురేష్‌వర్మ, సురేష్‌రాజు, ఎంపీటీసీ గోవిందు సాయిబాబాను దర్శించుకన్నారు.

**రేవు పోలవరంలో...**

ఎస్.రాయవరం : గురుపౌర్ణమి సందర్భంగా రేవుపోలవరం తీరంలో కొలువుతీరిన సాయిబాబాకు ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. అలాగే తిమ్మాపురం బాబా మందిరం వద్ద భారీ అన్నసమారాధన నిర్వహించారు. ఎస్.రాయవరం, దార్లపూడి, పెదగుమ్ములూరు, పి.ధర్మవరం, పెనుగొల్లు, వేమగిరి, జేవీపాలెం, వమ్మవరం తదితర గ్రామాల్లో బాబా మందిరాల్లో గురుపౌర్ణమి వేడుకలు నిర్వహించారు.

అచ్యుతాపురం(అనకాపల్లి): గురుపౌర్ణమి సందర్భంగా మల్లవరం సాయిబాబా ఆలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజల్లో ఎమ్మెల్యే కన్నబాబు రాజు, వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు బొడ్డేడ ప్రసాద్, డీసీసీబీ మాజీ చైర్మన్ సుకుమార వర్మ, మల్లవరం సర్పంచ్ పిన్నంరాజు వాసు పాల్గొన్నారు.

మునగపాక : మండలంలోని పలు గ్రామాల్లో సోమవారం గురుపౌర్ణమి వేడుకలు ఘనంగా జరిగాయి. సాయినామ కీర్తనలతో సాయి మందిరాలు మార్మోగాయి. మునగపాక సాయిబాబా ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. బాబా దర్శనానికి వచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఆలయ చైర్మన్ బొడ్డేడ వీరేంద్ర తగు చర్యలు తీసుకున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అన్న సమారాధనను సర్పంచ్ దిమ్మల అప్పారావు ప్రారంభించారు.

## జగనన్న సురక్షను సద్వినియోగం చేసుకోండి



ధ్రువీకరణ పత్రాలు అందిస్తున్న ఎమ్మెల్యే కన్నబాబురాజు

రాంబిల్లి: జగనన్న సురక్ష కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే యు.వి.రమణమూర్తిరాజు(కన్నబాబు) అన్నారు. దిమిలి, మామిడివాడ గ్రామాల్లో సోమవారం జగనన్న సురక్ష కార్యక్రమంలో ఆయన పాల్గొని లబ్ధిదారులకు పలు రకాల ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. ఈ సంధర్బంగా ఆయన మాట్లాడుతూ, ప్రజా సంక్షేమమే ధ్యేయంగా జగనన్న పనిచేస్తున్నారన్నారు. జగనన్న ప్రభుత్వానికి అండగా నిలవాలన్నారు. జగనన్న సురక్ష కార్యక్రమంలో ఉచితంగా సచివాలయాల వద్దే ధృవీకరణ పత్రాలు ఇస్తున్నామన్నారు. కార్యక్రమంలో డీసీసీబీ మాజీ చైర్మన్ సుకుమార వర్మ, తహసీల్దార్ పి. భాగ్యవతి, ఎంపీడీవో కొండలరావు, ఎంపీపీ జి.శిరీషశ్రీనుబాబు, జెడ్పీటీసీ నాగరాజు, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ పిన్నంరాజు కిషోర్, మండల సచివాలయ కన్వీనర్ కొవిరి రామకృష్ణ, వైఎస్సార్‌సీపీ నేత డీఎస్ఎన్ రాజు, వైస్ ఎంపీపీ వడ్డికాసులు, సర్పంచ్‌లు బంగారు చిలుకు, ఎం.అప్పలనర్స, ఉప సర్పంచ్ మురళీకృష్ణ, వైఎస్సార్‌సీపీ నాయకులు కరణం శ్రీహరి, నెట్టెం సత్యనారాయణ, ఎం.రాఘవేంద్ర పాల్గొన్నారు.

## ప్రజలకు మరింత చేరువగా పాలన

పాయకరావుపేట : రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ప్రజల వద్దకే పాలనను చేరువ చేస్తున్నారని జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ చిక్కాల రామారావు అన్నారు. నామవరం గ్రామంలో జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమానికి ఆయన హాజరై మాట్లాడారు. ప్రజలు తమకు కావలసిన ధ్రువ పత్రాలు కోసం కార్యాలయాల చుట్టూ తిరగకుండా గ్రామంలోనే పరిష్కరించడం జగనన్న సురక్ష కార్యక్రమం ఉద్దేశమన్నారు. గ్రామంలో 105 అర్జీలు నమోదు చేసినట్లు ఎంపీడీవో తెలిపారు. పలువురు అర్జీదారులకు చిక్కాల రామారావు, ఎంపీడీవో సాంబశివరావు, ఎంపీపీ ఇసరపు పార్వతీ తాతారావు ధ్రువపత్రాలు అందించారు. కార్యక్రమంలో డీటీ కె.నూకరాజు, పార్టీ నాయకులు లోవకుమార్, మాజీ ఎంపీటీసీ రామాల శ్రీను పాల్గొన్నారు. పాయకరావుపేట సచివాలయం-2 లో 218 అర్జీలు నమోదు చేయగా తహసీల్దార్ కె.జయప్రకాష్, పంచాయతీ కార్యదర్శి జె.చంద్రశేఖర్ ధ్రువపత్రాలు అందించారు. కాగా పాయకరావుపేట సచివాలయం - 2 లో జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమంలో పాల్గొన్న ఏఎంసీ వైస్ చైర్మన్ గూటూరు శ్రీను మండలంలో తూర్పు కాపులకు బీసీ-డి సర్టిఫికెట్లు మంజూరు చేయాలని కోరుతూ అధికారులకు వినతి పత్రం అందించారు. రాజుగారిబీడు ఏరియాలో యానాదుల కులస్తులకు ఎస్టీ సర్టిఫికెట్లు మంజూరు చేయాలని, అర్హులందరికీ ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని కోరారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ ధనిశెట్టి మాధవి తిరుమల్లేశ్వరరావు, ఈవోఆర్‌డీ సత్యనారాయణ, సత్తిబాబు, సుందర్రావు పాల్గొన్నారు.

## భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం



గ్రామానికి చేరుకున్న సర్వే రాళ్లను దించుతున్న రెవెన్యూ సిబ్బంది

ఎస్.రాయవరం : భీమవరం గ్రామంలో జగనన్న భూరక్ష పనులు చివరిదశకు చేరకున్నాయని వైఎస్సార్‌సీపీ గ్రామ కన్వీనర్, సీనియర్ నాయకులు గరగా శ్రీనివాసరావు అన్నారు. గ్రామంలో సర్వే పూర్తయిన తరువాత హద్దులను గుర్తిస్తూ ఏర్పాటు చేసే సర్వే రాళ్ల సోమవారం గ్రామానికి చేరుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా హర్షం వ్యక్తం చేస్తున్న రైతులను ఉద్దేశించి శ్రీనివాసరావు మాట్లాడుతూ సీఎంగా జగన్‌మోహన్‌రెడ్డి పగ్గాలు చేపట్టిన తరువాత గ్రామాల్లో భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపేందుకు జగనన్న భూరక్ష పేరుతో రీసర్వే ప్రారంభించారన్నారు. ఈ క్రమంలో తమ గ్రామంలో 20 ఎకరాలు దేవదాయ భూములు మినహా అన్ని సర్వే పూర్తయినట్టు చెప్పారు. ఇందులో 500 ఖాతాలకు సర్వే పూర్తి చేసి రైతులకు వివరాలు ఇవ్వడం జరిగిందన్నారు. గ్రామానికి 20 వేల సర్వే రాళ్ల అవసరం ఉండగా మొదట విడత లోడు మండలంలో తొలుతగా సోమవారం గ్రామానికి చేరుకున్నాయన్నారు. కార్యక్రమంలో స్థానిక వీఆర్వో నూకరాజు, సచివాలయ సర్వేయర్ రాము పాల్గొన్నారు.

## ప్రతి దరఖాస్తుకూ పరిష్కారం



ఎస్.రాయవరంలో జగనన్న సురక్ష కార్యక్రమంలో ధ్రువ పత్రాలు అందిస్తున్న సర్పంచ్ తదితరులు

ఎస్.రాయవరం : జగనన్న సురక్ష పథకంలో దరఖాస్తు చేసి ప్రతి దరఖాస్తు పరిష్కారం చూపుతూ లబ్ధిదారులకు ధ్రువీకర పత్రాలు అందజేస్తున్నామని తహసీల్దార్ విజయ్‌కుమార్ అన్నారు. ఎస్.రాయవరం సచివాలయం 2లో సోమవారం జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాలు అర్జీదారులకు అందజేశారు. తిమ్మాపురం-2 సచివాలయంలో ఎంపీడీవో రామచంద్రమూర్తి బృందం జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. సచివాలయానికి చేరిన దరఖాస్తులు అన్నింటికీ ధ్రువపత్రాలు అందజేసినట్లు ఎంపీడీవో తెలిపారు. కార్యక్రమంలో ఆయా గ్రామ సర్పంచ్‌లు కర్రి సత్యనారాయణ, భూపతి అప్పారావు, పంచాయితీ సత్యనారాయణ, రామిరెడ్డి, బృందం సభ్యులు డిప్యూటీ తహసీల్దార్ శ్యామ్‌కుమార్, ఈవోపీఆర్డీ సత్యనారాయణ పాల్గొన్నారు.

## విద్యావ్యవస్థలో విప్లవాత్మక మార్పులకు ప్రభుత్వం కృషి



ఎంఈవోలను సత్కరిస్తున్న ఉపాధ్యాయులు

ఎస్.రాయవరం : విద్యావ్యవస్థలో పెనుమార్పులు తీసుకువచ్చే దిశగా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందని ఎంఈవో ఏఎస్ఎస్ఏన్ మూర్తి అన్నారు. ప్రభుత్వం అదనపు ఎంఈవోగా నియమించిన పెన్నాడ అప్పారావు తన కార్యాలయంలో సోమవారం బాధ్యతలు చేపట్టారు. ఈ మేరకు విధుల్లో ఉన్న ఎంఈవో మూర్తి అదనపు ఎంఈవోకు స్వాగతం పలికారు. ఎంఈవో మూర్తి మాట్లాడుతూ మండలానికి అదనపు ఎంఈవో ఉండడం వలన విద్యలో మరింత పరిణతి, నాణ్యత పెరిగే అవకాశం ఉంటుందన్నారు. పలువురు ఉపాధ్యాయ సంఘ నాయకులు, ఉపాధ్యాయులు మండల విద్యాశాఖ కార్యాలయానికి చేరుకుని ఎంఈవో, అదనపు ఎంఈవోలను సత్కరించారు.

## సాయిబాబా మందిరం వద్ద అన్న సమారాధన



భక్తులకు అన్న సమారాధన చేస్తున్న నాయకులు

పాయకరావుపేట : గురుపౌర్ణమి సందర్భంగా పట్టణంలో గల బృందావనంలో గల శ్రీషిర్డీ సాయిబాబా మందిరం వద్ద అన్న సమారాధన జరిపారు. మందిరంలో ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ తోట నగేష్, వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రచార విభాగం అధ్యక్షుడు దగ్గుపల్లి సాయిబాబా, ఏఎంసీ వైస్ చైర్మన్ గూటూరు శ్రీను అన్నసమారాధన జరిపారు. జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ చిక్కాల రామారావు సాయిబాబాను దర్శించుకున్నారు. కార్యక్రమంలో సన్నబాబు, అబంటి రాంబాబు, కేశనకుర్తి సత్తిబాబు, నూకరాజు, జగతా శ్రీను పాల్గొన్నారు.

## విద్యార్థులకు వ్యాసరచన పోటీలు



వ్యాస రచన పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు

నక్కపల్లి : మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు 125వ జయంతిని పురస్కరించుకుని సోమవారం చినదొడ్డిగల్లు పాఠశాలలో ఇంగ్లిష్ క్లబ్ వ్యవస్థాపకుడు ఏడిద వెంకటరమణ వ్యాసరచన పోటీలు, వక్తృత్వ పోటీలు నిర్వహించారు. పలువురు విద్యార్థులు ఈ పోటీల్లో పాల్గొన్నారు. స్వాతంత్ర్య సంగ్రామంలో అల్లూరి పాత్ర అనే అంశంపై నిర్వహించిన ఈ పోటీల్లో విజేతలకు బహుమతులు ప్రదానం చేస్తామన్నారు. దేశానికి స్వాతంత్ర్యం తీసుకురావడం కోసం ప్రాణత్యాగం చేసిన అల్లూరి ఆశయ సాధనకు కృషి చేయాలని వెంకటరమణ కోరారు.





## నూతన బ్రిడ్జిని ప్రారంభించాలని వినతి

మునగపాక : నూతనంగా నిర్మించిన గవర్ల అనకాపల్లి బ్రిడ్జిపై రాకపోకలు సాగించేలా చర్యలు తీసుకోవాలని కోరుతూ సోమవారం అనకాపల్లి జిల్లా కలెక్టర్ కార్యాలయం అధికారులకు సీపీఎం నేతలు శ్రీనివాసరావు, మహేశ్వరరావు వినతిపత్రం అందజేశారు. అనకాపల్లి జాతీయ రహదారి నుంచి పరవాడకు వెళ్లే మార్గంలో గవర్ల అనకాపల్లి వద్ద గతంలో ఉన్న బ్రిడ్జి శిథిలావస్థకు చేరుకోవడంతో పదేళ్ల క్రితం నూతనంగా బ్రిడ్జి నిర్మించారన్నారు. బ్రిడ్జికి ఇరువైపులా బెర్మ్‌లు ఏర్పాటు చేయకపోవడంతో రాకపోకలు జరగడం లేదన్నారు. ప్రస్తుతం ఉన్న బ్రిడ్జి శిథిలమైందని, తక్షణమే ఉన్నతాధికారులు స్పందించి నూతనంగా నిర్మించిన బ్రిడ్జిని ప్రారంభించేలా చూడాలని కోరారు.

## ఆకట్టుకున్న సాంస్కృతిక ప్రదర్శనలు



కళాకారులను సత్కరిస్తున్న దృశ్యం

మునగపాక: గురు పౌర్ణమి వేడుకల్లో భాగంగా మండలంలోని తోటాడలో ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఓంకార పీఠం వద్ద ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో విశాఖకు చెందిన సంయుక్త మ్యూజిక్ అండ్ డ్యాన్స్ అకాడమీ శిక్షకులు అరుణ పరమేష్ బృందం ప్రదర్శించిన నృత్యం ఎంతో ఆకట్టుకుంది. దీనిలో భాగంగా కళాకారులను సర్పంచ్ దొడ్డి మంగవేణి భర్త కోటేశ్వరరావు, ఎంపీటీసీ కాండ్రేగుల వెంకటలక్ష్మి , మేనేజింగ్ ట్రస్టీ సూరిశెట్టి సుసుమ తదితరులు ఘనంగా సత్కరించారు.